విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 15,డిసెంబర్ 2023

జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- పంటల వారీగా నష్టపరిహారం అందించాలి
- రైతులను అన్ని విధాల ఆదుకోవాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-శింగనమల: జిల్లా వ్యాప్తంగా కరువు చాయలు అలుముకొని రైతులకు తీవ్రంగా నష్టపోయారని జిల్లాలో కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు,ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షత వహించారు,ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, తెలుగుదేశం పార్టీఅనంతపురం మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,నాగరాజు, రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్,శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవక కరువు చాయలు అలముకుంటే, రైతులను ఆదుకునేది పోయి రైతు సమస్యలను విస్మరించా రని,రైతుల పట్లరాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ప్రతి పంచాయతీలోనూ ఆర్బిఐ ద్వారా రైతులకు ఎరువులు మందులు విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పి ఏ ఒక్క రైతు భరోసా కేంద్రంలోని అందించిన పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, అధిక ధరలతో పెట్టుబడులు ఖర్చులు పెరిగిపోయి, పెట్టిన పెట్టుబడులు చేతికందక రైతులు లబోదిలో మంటుంటే రైతులను ఆదుకో కుండా విస్మరించాడన్నారు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో బటన్ నొక్కి పేద ప్రజల సంక్షేమం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకుతున్నాడని, బటనే మో నొక్కుతాడు కానీ ఖాతాలో డబ్బులు జమ కాలేదని, మండిపడ్డారు, రైతు దేశానికి వెన్నెముక వంటి వాడంటారు, కానీ రైతుకు చేసిన మేలే మి లేదన్నారు, అందుకే సిద్ధంగా జగన్మోహన్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడన్నారు, పంటలు వేసి అన్ని విధాల నష్టపోయిన రైతన్న వెంటనే ఆదుకోవాలని పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం రైతులకు భీమా చెల్లించినందున భీమ దక్కలేదని రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రైతుల పక్షాన నిలబడి పోరాడు తామని హెచ్చరించారు, రైతులు రైతు కూలీల న్యాయమైన కోర్కెల సాధనకై ఉద్యమిస్తే జగన్ ప్రభుత్వం అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నారని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, రైతులను కాపాడుకోవడానికి వారి సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు,, అధికారపక్షంలోని మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ఏ ఒక్కరైనా రైతులను సందర్శించి పంట పొలాలు పరిశీలించి వారి గురించి మాట్లాడిన పాపాన పోలేదని, రైతు సమస్యలు వీరికి పట్టవా? అని ప్రశ్నించారు, అధికారులు తప్పుడు లెక్కలు వేసి రైతులను నిలువునా మోసం చేశారని జగన్మోహన్ రెడ్డి రైతు ద్రోహి అని నిలదీశారు,జిల్లా కరువు పరిస్థితులను, జిల్లా స్థితిగతులను కేంద్ర బృందానికి వివరించామని, కేంద్ర బృందం జిల్లాకు ఏమి న్యాయం చేస్తుందో వేచి చూడాలన్నారు, దుర్భరమైన కరువు పరిస్థితుల్లో పనులు లేక రైతులు రైతు కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, వలసలను నివారించి కరువు సహాయక చర్యలు చేపట్టి ఉపాధి హామీ పనిని కల్పించాలని డిమాండ్ చేశారు, రోజు పులి వేతనం 600 రూపాయలు చెల్లించాలని ఒక్కో కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని కోరారు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో పల్లెల్లో గంజి కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజలు ఆకలితో ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇంత జరుగుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం బాధాకరమన్నారు, రైతులు, రైతు కూలీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే తెలంగాణలో కేసీఆర్ కు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి కూడా పడుతుందని హెచ్చరించారు, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు,ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులకు వైఎల్ రామాంజనేయులు, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, గుంతకల్లు నియోజకవర్గం వీరభద్ర స్వామి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళ్లాయి స్వామి, ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నదాత ..కాలానికి ఎదురీత

- పంట కాపాడుకోవడానికి రైతు పాట్లు
- ట్యాంకర్లతో నీటి సరఫరా వే లలో వ్యయం

విశాలాంధ్ర-బొమ్మనహల్ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల తో హెచ్ ఎల్ సి నీరు బంద్ కావడంతో అన్నదాతలకు కాలానికి ఎదురీదక తప్పడం లేదు సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్న పంటలు అన్నదాతను ఆవేదనకు గురి చేస్తున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతన్నకు కన్నీరు తెప్పిస్తున్నాయి.విధి లేని పరిస్థితుల్లో పంటలను కాపాడు కునేందుకు కర్షకులు అనేక కష్టాలు పడుతున్నారు కొందరు ఎకరాకు పదివేలు వెచ్చించి ట్యాంకర్లతో నీరు తోలి తడులు అందిస్తున్నారు మరికొందరు వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేయించి నీరు పెడుతూ పంటను రక్షించుకుంటున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ మొదలైనప్పటి నుంచి అరకొర గానే వానలు కురిశాయి. ఈ వర్షాలకే రైతులు వివిధ రకాల పంటలు సాగు చేశారు. అడపాదడపా కురిసిన వర్షంతో పంటలు ఒక దశ వరకు వచ్చాయి. ఆ తర్వాత వరుణడు పూర్తిగా ముఖం చాటేశాడు. దీంతో చేతికి వచ్చే దశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి అన్నదాతల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వేల రూపాయలు ఖర్చు చేసి ట్యాంకర్లతో నీరు పెట్టి పంటలను రక్షించుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. మండలంలోని గోవిందవాడ గ్రామంలో సాగు చేసిన మిరప పంటను కాపాడుకునేందుకు కౌలురైతు మల్లేష్ ట్యాంకర్ నీటితో మిరప పంటకు తడిపాడు ఒక ట్యాంకర్ కు 1200 రూపాయలు ఖర్చవుతుందని కౌలు రైతు మల్లేష్ అన్నారు.

కూనంనేనికి అభినందనలు

విశాలాంధ్ర- యాడికి: కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావుకు అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి గురువారం అభినందనలు తెలిపారు. హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కూనంనేని సాంబశివరావుకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో కూనంనేని కి సిపిఐ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వ హించినట్లు ఆయన తెలిపారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డిని సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

క్రీడాకారులకు ప్రోత్సహం

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం నుండి 46 జూనియర్ గర్ల్స్ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన టి . శారద అనే విద్యార్థిని డిసెంబర్16వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లో జరుగుతున్న జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు వెళ్ళాడానికి ఆర్థిక లోటుతో ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆమెను చేరదీసి ఆర్థికంగా అవసరమైన రవాణా ఖర్చులను ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఆర్డినేటర్ రామంజి,హ్యాండ్ సెక్రటరీ శివశంకర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కళ్యాణదుర్గం అర్బన్ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్ సురేష్ పని చేస్తూ ఈ ఏడాది అక్టోబర్ 25 వ తేదీన అనారోగ్య కారణాలతో చనిపోయాడు. 2009 బ్యాచ్ నకు చెందిన ఈయన సహచర బ్యాచిమేట్స్ మానవతాథృక్పథంతో సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలన్న సంకల్పంతో రూ. 3.53 లక్షలు పోగు చేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చెక్కు రూపంలో మృతుడి భార్య సుజాతకు అందజేశారు.సురేష్ బ్యాచిమేట్స్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ విద్యార్థి విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గంగుల కుంట కేశవర్ధన్ రెడ్డి ఎంపిక

విశాలాంధ్ర-తాడిపత్రి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాడిపత్రికి చెందిన వైసిపి నాయకుడు గంగులకుంట కేశవర్ధన్ రెడ్డి అనే తనను ఎంపిక చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా తన ఎంపికకు సహకరించిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, నా దైవ సమానులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వనుగంటి చైతన్య, ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి, మద్ది రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన పై నమ్మకం నుంచి రాష్ట్ర పదవి అప్పజెప్పినందుకు, పార్టీ అభివృద్ధి కోసం 2024 ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా అందర్నీ కలుపుకుంటూ ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.

ఆశా వర్కర్లకు అండగా టీడీపీ

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆశా వర్కర్లకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు ఆశా వర్కర్ల 36 గంటల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. ఆశ వర్కర్ చాలీచాలని జీతాలు ఇస్తుంటే నాకు ఎంతో బాధగా ఉందని మహిళలు ఏనాడు ఇంత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసన తెలపలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళల అభ్యున్నతకై పాటుపడింది తప్ప ఇలా నిరంకుశంగా వ్యవహరించలేదన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన కోరికలు తక్షణమే అమలుచేయాలన్నారు. అర్హత ఉన్న వారికి రాజకీయ జోక్యం లేకుండా పదోన్నతులు కల్పించాలన్నారు. పదవి విరమణ సమయంలో రావాల్సిన బెనిఫిట్స్ తో పాటు అదనంగా 5 లక్షలను అందచేయాలన్నారు. విధినిర్వహణలో మృతి చెందితే వారికుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన నాయకులు అబ్దుల్లా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఛాంపియన్ శివ తేజ కు అభినందన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఇటీవల శ్రీకాకుళం జిల్లా యలమంచిలి లో జరిగిన మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ పోటీలలో అనంతపురం వేణుగోపాల్ నగర్ కు చెందిన మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్ర ప్రసాద్ కుమారుడు శివ తేజ చారుగుండ్ల రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో తృతీయ స్థానాన్ని సంపాదించుకొన్నరు.ఈ సందర్భంగా గురువారం అనంతపురం శాసన సభ్యులు శ్రీ అనంత వెంకటరామి రెడ్డి శివ తేజ రాష్ట్ర స్థాయి లో బాడీ బిల్డింగ్ ఛాంపియన్ లో తృతీయ స్థానాన్ని దక్కించు కొన్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, అనంతపురం జిల్లాను రాష్ట్ర స్థాయి లో గుర్తింపు ను తెచ్చినందుకు శివ తేజ ను అభినందించి ముందు జరగబోయే పోటీ లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

అంగన్వాడీల సమ్మెకు భారి ఎత్తున మద్ధతు

విశాలాంధ్ర - ఉరవకొండ : అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా విడపనకల్లు మండల కేంద్రంలో దీక్ష శిబిరంలో వారు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు అంతేకాకుండా వారు దీర్ఘా శిబరం వద్దే వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.వీరి ఆందోళనకు సిపిఐ పార్టీ నాయకులు చెన్నా రాయుడు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,వేలు తగ్గకుండా ఇవ్వాలి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలి మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలిని మినీ వర్కర్లకు ప్రమోషన్ల ఇవ్వాలిని ఐసిడిఎస్ కు బడ్జెట్ ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరా లకు పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడంతోపాటు గ్యాస్ను ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేసి 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు బిల్లుల వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఉరవకొండ వజ్రకరూరు మండల కేంద్రాలలో కూడా అంగన్వాడి సిబ్బంది మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు.

తాడపత్రి : పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారము అంగన్వాడి కార్యకర్తల మూడవరోజు కొనసాగిస్తున్న నిరసన దీక్షలకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల సమస్యలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నాడు. అంగన్వాడి కార్యకర్తలను వాగ్దానం ఇచ్చి మోసం చేయడం తగదన్నారు. రాబోవు ఎన్నికలలో అంగన్వాడీ కార్యకర్తలు తమ బాధను ఓటు రూపంలో వైసీపీ ప్రభుత్వం పై వెళ్లకక్కుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వీ.టి.రామాంజనేయులు, అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఓబులేసు, సుధాకర, సంజీవ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు టీడీపీ మద్దతు

పామిడి : గత 3 రోజుల నుంచి పామిడి మండల పరిధిలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ నిర్వాదిక సమ్మె ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమ్మె కొనసాగిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రతివక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే 1000 రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్నా హామీ నీలాబెట్టుకోవాలని, అలాగే వివిధ డిమాండ్స్ అమలు చేయాలని నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మెలో ఏపీ సీఎం డౌన్ డౌన్ అంటూ ఏపీ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి సమ్మె కొనసాగించారు. తెదేపా నాయ కులు సంగిభావం తెలిపారు. తెదేపా నాయకులు మాట్లాడుతు ప్రతిపక్షం లో ఉన్నప్పుడు నోటికొచ్చిన హామీ ఇచ్చి ప్రజలను ఉద్యోగస్తులను మోసం చేసాదని పేర్కొన్నారు.మీ డిమాండ్స్ కు టీడీపీ పార్టీ అనుకూలంగా ఉందన్నారు జగన్ రెడ్డి అధికారం నుంచి గద్దెదింపి చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేస్తే మీ డిమాండ్స్ తీరుస్తామని అలాగే సంక్షేమ పథకలు ఉద్యోగస్తులకు కూడా ఇస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు ఎం.హెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి, గౌస్ పీరా, తేలు భాష, జింకల రామకృష్ణ, వడ్డే శివ కుమార్, మహమ్మద్ రఫీ, లక్ష్మన్న, సూరి,దాదా, రంగనాయకులు,గాదిలింగ,రామాంజి, మస్తాన్, రమేష్, రామాంజినేయులు, ధను, ఎర్రగుడి జిలాన్, మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

తాడిపత్రి: పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారము అంగన్వాడీల సమస్యలపై అంగన్వాడీ కార్యకర్తలు మూడవరోజు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచుతామని వాగ్దానం ఇచ్చారు. అధికారం చేపట్టి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న జీతాలు పెంచకపోగా కొత్త నిబంధనలు పెట్టి వారిని ఇబ్బందులు పెడుతున్నారు.

అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలకు నెల నెల అద్దెల బిల్లు సమయానికి ఇవ్వకుండా ఉన్నారన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, పిల్లలకు వంట చేయడానికి కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు సమయానికి ఇవ్వడం లేదని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి పలు రూపాలలో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కుందుర్తి నరసింహాచారి, రసూల్, అయుబ్, శివ, మని, అల్తాఫ్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాలను తెరిచిన అధికారులు

ఉరవకొండ : న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ సిబ్బంది గత మూడు రోజులుగా సమ్మెలో ఉన్నారు. సమ్మె విరమిం చాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అంగన్వాడి సిబ్బంది యధావిధిగా సమ్మె లో కొనసాగుతూ ఉండడంతో గురువారం మూసి ఉన్న అంగన్వాడి కేంద్రా ల తాళాలు పగలగొట్టి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్రంలో ఉన్న సామగ్రి, గుడ్లు, పాలు తదితర పౌష్టిక ఆహారాలను స్వాధీనం చేసుకుని చిన్నారులు, బాలింతలు గర్భిణీలకు అందజేశారు. ఉరవకొండ విడపనకల్లు వజ్రకరూరు మండలాల్లో మూసి ఉన్న కేంద్రాలను గ్రామపంచాయతీ, సచివాల సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై అంగన్వాడీ యూనియన్లు పెద్ద ఎత్తున ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా కేంద్రాలను తెరవడం శోచనీయమన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కూడా తాము సమ్మెలోనే కొనసాగుతామని తెలిపారు.

ఓట్ల కోసం రైతులపై కపట ప్రేమ

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఎన్నికలు వస్తున్నాయని తెలిసే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా జనం వద్దకు వస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రంగస్వామి నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు పేదల సంక్షేమం కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు..ఈ రోజు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ సీఎం జగన్‌పై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా సాధికారత వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు దోపిడీ చేస్తే ఈరోజు వాలంటీర్లు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతపురం నగరంలో సీఎం జగన్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల రూ.800 కోట్లతో అభివృద్ధి వనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణారెడ్డి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ రమణారెడ్డి, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణా, కార్పొరేటర్లు దుర్గాదేవి, శ్రీనివాసులు, టివి చంద్రమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్ర, పాన్ సాధిక్, పెట్రోల్ వెంకటరాముడు, పుల్లన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాకు బయలుదేరిన సీపీఐ

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్ : మిర్చి రకం పంటలు డబ్బి బ్యాడికి కారం మిర్చి పంటలు బైరాన్ వైరస్ ఆకు ముడతలతో నులిపురుగులతో పూర్తిగా దెబ్బతిని అప్పులు పాలైన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ, ఏపి రైతు సంఘం ఆద్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ వద్ద ధర్నాకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగార్జున ఆద్వర్యంలో పట్టణం నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిప్పేస్వామి, నర్సింహులు, సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్,రాయదుర్గం, కనేకల్, హీరేహాళ్, మండలం కార్యదర్శులు గౌస్ దుర్గన్న, హనుమంతు,మహిళా సమైక్య నాయకురాలు సుజాతమ్మ,పార్వతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు అంజి,ఏఐవైఎఫ్ నాయకులు యోగేంద్ర, సీపీఐ నాయకులు రఫీ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పాడే మోసిన ప్రభుత్వ విప్ కాపు

విశాలాంధ్ర -కణేకల్లు: కణేకల్ టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి మాతృ మూర్తి టి. లక్ష్మీదేవి మృతి చెందడంతో ఆమె పాడేను రాయ దుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మోసి అం త్యక్రియల్లో పాల్గొన్నారు. వై.యస్.ఆర్ సీపీ కణేకల్ టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి మాతృమూర్తి టి. లక్ష్మీదేవి అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున స్వర్గస్తుల య్యా రు. నేడు తన యొక్క అంత్రక్రియల కార్యక్రమంలో పాల్గొని పాడేను మెసి స్మశాన వాటిక వరకు వెళ్లి అంత్రక్రియలు ముగింపు అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పు ధైర్యాన్ని అందించారు. ఆయనతో పాటు స్థానిక మరియు మండల పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిద్దాం

విశాలాంధ్ర-ఆత్మకూరు: వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిద్దాం.. బాబు ను సీఎం చేద్దామని మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలోని పి.సిద్ధరాంపురం గ్రామంలోని బూత్ నెంబర్ 1,2లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు నాగేంద్ర, మండల క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, బూత్ కన్వీనర్ ధనుంజయ, ఉపేంద్ర జిల్లా ఎస్టీ సెల్ వెంకటేశులు, రాధా, ఆదినారాయణ, వడ్డే మోహన్, ఆంజనేయులు సుధాకరస్వామి, బ్రహ్మానంద, కోమలపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

విశాలాంధ్ర -బొమ్మనహల్ : మండలంలోని బండూరు గ్రామంలో వైద్య సిబ్బంది గురువారం విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రాకుండా ఉంటాయని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా తదితర వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి నాగేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు వసంతమ్మ ,ఉపాధ్యాయుడు అశోక్, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 15,డిసెంబర్ 2023

కరువు రైతులకు రుణమాఫీ చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా ను కరువు జిల్లా గా ప్రకటించి రైతులకు రుణమాఫీ చేయాలనీ తుఫాను వల్ల నష్టపోయినా రైతులను ఆదుకోవాలి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు దు కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనే యులు పేర్కొన్నారు.గురువారం సిపిఐ రాష్ట్ర కమిటీ పిలువు లో మేరకు సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమయ్య, ఆంజనేయులు మాట్లాడుతు శ్రీ సత్యసాయి జిల్లాను పూర్తిగా కరువు జిల్లాగ ప్రకటించాలన్నారు. జిల్లాలో 21 మండలాలను మాత్రమే ప్రకటించి 11మండలను ప్రకటించకపోవడం అన్యాయ మన్నారు. మిగిలిన 11మండలాలను కరువు మండలాలు గా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టా లని డిమాండ్ చేస్తున్నామన్నారు.తుఫాను వల్ల నష్ట పోయిన రైతులకు ఏకరా కు 25 వేల రూపాయలు చెల్లించాలన్నారు. కరువు తీవ్రత ఏక్కువగా ఉండటం తో రైతులు, వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లుతున్నారని వెంటనే వలసలను ఆపాలన్నారు. రాష్ట్రంలోని 470 మండలను కరువు మండలాలు గా ప్రకటించాలన్నారు. అన్ని పంటలకు ఇన్సూరెన్స్ ప్రకటించాలన్నారు. కరువు, తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించి 1000, కోట్లు నిధులు విడుదల చేయాలన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నికలెక్టర్ కార్యాలయం లో ఏవో, కు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రైతుసంగం జిల్లా కార్యదర్శి రమణ, వ్యవసాయ కార్మికసంగం జిల్లా కార్యదర్శి గంగాద్రి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్, సిపిఐ,నాయకులు వెంకటనారాయణ చలపతి, వెంకటరమణ, కాటమయ్య, చౌడప్ప, ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా రెవెన్యూ అధికారులు

- అసైన్డ్ భూముల వ్యాపారంలో బిజీ బిజీ
- పైసలిస్తేనే పాసు పుస్తకాలు రెవిన్యూలో అవినీతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: ప్రభుత్వం 2002 కు ముందు ఇచ్చిన డీ పట్టాలకు యాజమాన్య హక్కులు ఇస్తామని జీవో విడుదల చేయడంతో చిలమత్తూరు మండలంలోని రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారిపోయారు. సాక్షాత్తు వీఆర్వోలే డిపట్టా భూములని క్రయ విక్రయాలు జరుపుతూ రియల్టర్లకు మించి పోయారని ఆరోపణలు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఎక్కడ చూసినా వీళ్ళే భూ యజమానుల వద్దకు వెళ్లి అసైన్డ్ భుములైన సరే అంటూ అగ్రిమెంట్ లు వేయిస్తూ మరో పక్క దలరులుగా మారుతున్నారు. రియల్ మాఫియాతో మిలాకత్ అవుతూ రికార్డుల సైతం రియల్ వ్యాపారులకు అప్పజెప్పతున్నారు. ఇక అసైండ్ చట్టాన్ని కాపాడల్సిన అధికారులే దానిని వ్యాపారం చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి..

"వన్ బీ" లు చేయాలన్నా సొమ్ము చెల్లించల్సిందే.. కొంత మంది రెవెన్యూ అధికారులు అసెండ్ భూముల వ్యాపారం చేస్తుంటే మరికొంత మంది వీఆర్వోలు పాసు బుక్ లు చేసేందుకు, 1బీ అడంగల్ కు హక్కు ఉన్న భూములను ఎక్కించేందుకు పెద్ద మొత్తంలో రైతుల దగ్గర నుండి వసుళ్లు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. తాజాగా ఓ వీఆర్వో రైతు దగ్గర 10 వేలు ఫోన్ పే వేయించుకోవడంతో రైతు విలేకర్లను ఆశ్రయించాడు. ఇలా అవినీతికి అడ్డగా చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం మారడానికి కారణాలు లేకపోలేదు. కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్,ఆర్ ఐ పోస్ట్ లు ఖాలీగా ఉన్నాయి. దీంతో వీఆర్వో తర్వత నేరుగా తహశీల్దార్ తర్వత తహశీల్దర్ గా ఓ వీఆర్వో వ్యవహరిస్తూ తనకున్న సీనియారిటీతో అందర్నీ టీం చేసుకొని పెద్ద ఎత్తున వ్యాపారానికి తెగబడుతున్నట్లు ఆరోపణలు గుప్పమంటున్నాయి. తహశీల్దార్ కూడా వీఆర్వోల మీద ఆదారపడుతుండటంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా పరిమలిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆ వీర్వో వద్దకు వెలితేనే పని జరిగుతుంది..... సీనియర్ గా చెప్పబడే ఆ వీఆర్వో వద్దకు వెలితేనే పనులు జరుగుతాయన్న అంచనాలకు రైతులు వచ్చేశారు. ఇక కాలుసు చెల్లిస్తే తప్ప పనులు ముందుకు సాగడం లేదు దీంతో సాదారణంగా సచివాలయంలో అప్లే చేసుకుంటే 1 బీ అడంగల్ పని కావడం లేదు. ముందస్తు ఆ వీఆర్వో ని కలవాలి ఆ తర్వత సంబందిత రెవెన్యూ పొలం వీఆర్వోకి అతను రెఫర్ చేస్తాడు వ్యాపారం కుదిరితే క్లయింమ్ పై సంతకం చేస్తారు. ఆ తర్వత ఆన్ లైన్ లో అప్లే చేయమంటారు. ఇలా దోచుకున్నకాటికి దోచుకున్నంత లాగిచ్చేస్తున్నారు. లేక పోతే కొన్న భూములకు కూడా ఆర్ హెచ్, ఓల్డ్ ఈసీ అంటూ సవాలక్ష అడ్డంకులు చెబుతూ కాలక్షేపం చేసి రైతులే ఏమన్న ఇస్తాం అనే దాకా సాతాయించడం పరిపాటిగా మారింది. ఒక సచివాలయ విఆర్ఓ పట్టాదర్ పాస్ పుస్తకం మంజూరు చేసే విషయంలో పెద్ద మొత్తంలో లంచం అడుగుతున్నారు బాధిత రైతు వాపోతున్నాడు.. తండ్రి కుమారునికి వీలునామా చేసి మరణించాడు. అందుకు కొడుక్కి పాస్ బుక్ చేయదానికి క్లైమ్ అప్లయ్ చేశాడు. అయితే సదరు వీఆర్వో 20 వేలు లంచం అడుగుతున్నట్లు తెలిపాడు. మరో రైతు పాస్ పుస్తకాన్ని అప్లై చేశాడు. అతని 5 వేలు లంచం తీసుకొని మూడు నెలలైనా పాసు పుస్తకం చేయకుండా రైతును తిప్పుకుంటుంది ఓ వి ఆర్ ఓ..

కలెక్టర్ స్పందించేనా...? పలు విమర్శలతో కాలం నెట్టుకొస్తున్న తహశీల్దార్ కార్యాలయంలో ఖాలీపడ్డ స్థానాల్లో అధికారులను నియమించి అవినీతికి పాల్పడిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రజలకు పరదర్శకంగా నిష్పక్ష పాతంగా సేవలు అందించేలా జిల్లాకలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భార్యపై అనుమానంతో గొంతు కోసి పరారైన భర్త

మహిళ పరిస్థితి విషమం

విశాలాంధ్ర-గోరంట్ల: భార్యపై అనుమానంతో భర్త తరచు గొడవ పడుతూ చివరకు పుట్టింటికి వదలి వస్తానని పిలుచుకొని వెళ్తూ మార్గమధ్యంలోని అటవీ ప్రాంతంలో భార్య గొంతు కోసి భర్త పరారైన సంఘటన గురువారం చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... నల్లమడ మండలం కురుమల గ్రామానికి చెందిన అనిత తో గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీ కొలిమి పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు తో గత ఐదేళ్ల క్రితం వివాహమైంది, అయితే తరచూ భార్యను అనుమానంతో వేధిస్తూ ఉండడంతో ఆమె పుట్టింటికి వెళ్ళింది, గత 20 రోజుల క్రితం భర్తకు ప్రమాదం జరగడంతో కొలిమిపల్లికి వచ్చింది, అయితే గురువారం పథకం ప్రకారం పుట్టింటికి వెళ్లి వస్తామని ద్విచక్ర వాహనంలో పిలుచుకుని వెళుతూ గోపి దేవరపల్లి అటవీ ప్రాంతానికి వెళ్ళగానే రోడ్డు ప్రక్కన గొంతు కోసి పరారయ్యాడు, దీంతో ఆమె రక్తపు మడుపులో పడి ఉండగా అటుగా వచ్చిన ప్రయాణికులు పోలీసులు సమాచారం అందించడంతోపాటు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.పుట్టపర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్

విశాలాంధ్ర-గుడిబండ: పేద బడుగు బలహీనవర్గాల సర్వతో ముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మాజీ శాసనసభ్యులు కరికెర సుధాకర్ కోరారు.మడకశిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎన్.మంజునాథ్ ఆధ్వర్యంలో ఆమిదాలగొంది పంచాయతీ పరిధిలోని ఆమిదాల గొంది,హెచ్. ఆర్.పాళ్యం, దిగువరామగిరి,ఎగువ రామగిరి, ఏ.ఆర్.రోప్పం,గౌరీపురం, టి.డి.పల్లి, తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆశీస్సులు కోరుతూ ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి ఇంటింటికి వెళ్లి గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నిరంతరం ప్రజా సంక్షేమం కొరకు మీలో ఒకడిగా పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంజునాథ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబుప్రసాద్, ఆవుల నాగరాజు, పి.రామాంజనేయులు,రామకృష్ణ, రిజ్వాన్, బాయపురెడ్డి, మల్లికార్జున, వెంకటేష్,రామప్ప, మంజునాథ్,నాగేంద్ర,రమేష్ మాజీ సర్పంచ్ అంజినప్ప, గుడిబండ మండల కాంగ్రెస్ నాయకుడు ఎస్.హెచ్. రాయుడు, క్రిష్టప్ప, నాగభూషణ,రామలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టంను రద్దు చేయాలి

ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 23ని వెంటనే రద్దు చేయాలని ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. కోర్టు ఆవరణములో రెండవ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు, బిసి న్యాయవాదుల సంఘం, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు-సాకే నరేష్, ఆర్ ఆర్ ఎస్ వి వి, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు బాబా వలి, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొని మద్దతు పలికారు. రెండవ రోజు దీక్షలో న్యాయవాదులు కిషోర్ కుమార్, రామాంజనేయులు, మహేష్, బిల్లే రవీంద్ర, అశోక్ కుమార్ టి.బాబులు ఉన్నారని వారు తెలిపారు.

మానవత్వం చాటుకున్న కౌన్సిలర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని రాంనగర్లోని చేనేత కార్మికుడు చింత రమణదాస్ కుమారుడు ధర్మతేజ అనే అబ్బాయి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కరెంటు షాక్కుకు గురై తీవ్ర గాయాలతో ప్రస్తుతం బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారాన్ని తెలుసుకున్న 39 వ వార్డు కౌన్సిలర్ కడప రంగస్వామి వారి సోదరుడు కడప ఈశ్వర్ రంగా వార్డులో ప్రతి ఇంటింటికి వెళ్లి బాబు చికిత్స కోసం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ రంగస్వామి తన వంతుగా పదివేల రూపాయలు విరాళాలుగా 60 వేల రూపాయలు వసూలు చేసి ఆ కుటుంబానికి అందజేశారు. వార్డు ప్రజలు రంగస్వామి చేసిన ఈ సేవా కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మానవతను చాటుకొని వార్డు ప్రజలు లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ధర్మవరం : ఇటీవల తిరుపతిలో జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీలలో ధర్మవరం మండలం పరిధిలోని చిగిచర్ల హైస్కూల్లోని నలుగురు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక రావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనస్ 35 వైట్ కేటగిరీలో విక్రాంత్, మైనస్ 32 వైట్ కేటగిరీలో యశ్విత, మైనస్ 40 వైట్ కేటగిరిలో లాస్య రెడ్డి,మైనస్ 52 వైట్ కేటగిరీలో యశస్విని లు బంగారు పతకమును సాధించడం జరిగిందని తెలిపారు. ఈనెల 15 నుంచి కేరళలోని ఎర్నాకులంలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు వీరు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఆ విద్యార్థులకు తెలియజేశారు.

అంగన్వాడీల న్యాయపోరాటానికి మద్దతు

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలో గురువారం గోరంట్ల, సోమందేపల్లి ,పరిగి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు వారు అంగన్వాడీ ఉద్యోగస్తుల నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తల గౌరవ వేతనం 4200 నుంచి 10,500 పెంచారు. హెల్పర్ల జీవితాన్ని 6 వేలకు పెంచారు రాష్ట్రం లో 18,000అంగన్వాడి కేంద్రాలను కొత్తగా నిర్మించారని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాల్లో సిబ్బంది జీతాన్ని కేవలం 1000 రూపాయలు పెంచి గొప్పగా చెప్పుకుంటున్నాడు. అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు, వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు ఎల్లప్పుడూ సిపిఐ, తెలుగుదేశం పార్టీ, అండగా ఉంటుందని తెలిపారు. టీడిపి నాయకులు,కార్యకర్తలు, సిపిఐ నాయకులు సాయి నగర్, చాంద్బాషా, అల్లా భాకాష్, సిపిఎం రాజగోపాల్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం సంపూర్ణ మద్దతు

పెనుకొండ : మండల కేంద్రంలో గురువారం పెనుకొండ రోద్దం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఎం నాయకులు అంగన్వాడీ ఉద్యోగస్తుల నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడి కార్యకర్తల గౌరవ వేతనం 4200 నుంచి 10,500 పెంచారు. హెల్పర్ల జీవితాన్ని 6 వేలకు పెంచారు రాష్ట్రంలో 18,000అంగన్వాడి కేంద్రాలను కొత్తగా నిర్మించారని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాల్లో సిబ్బంది జీతాన్ని కేవలం 1000 రూపాయలు పెంచి గొప్పగా చెప్పుకుంటున్నాడు. అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు, వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు ఎల్లప్పుడూ సిపిఐ , సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు, సిపిఐ నాయకులు మల్లికార్జున, కిష్టప్ప, వెంకట్ రాముడు, సిపిఎం నాయకులు రమేష్, హరి, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3 వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

విశాలాంధ్ర - తలుపుల : అంగనవాడి కార్యకర్తలు సమ్మె 3 వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి హెల్పర్సన్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు తలుపుల మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు మోకాళ్ళపై నిరసన తెలుపుతూ తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి వైస్ సంఘం జిల్లా సెక్రెటరీ సుబ్బిరెడ్డి సంబంధించిన అధికారులు సమ్మెను విరమింప చేయాలని, తమపై ఒత్తిళ్లు చేస్తున్నారని వాపోయారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెనే విరమించుకోమని ఘాటుగా స్పందించారు. దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, మినీ అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

అంగనవాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర -ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ముదిగుబ్బ తాసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడి సిబ్బంది నిర్వహించిన మూడవరోజు నిరాహార దీక్ష కు సంఘీభావం తెలిపిన అఖిల పక్షం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసినేని ప్రభాకర్, ని సార్ తదితరులు అంగనవాడి కార్యకర్తలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడి సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో అఖిల పక్షం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు.

సంఘీభావం తెలిపిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆదేశాలు మేరకు ముదిగుబ్బ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా మరియు తమ న్యాయమైన డిమాండ్లు సాధనకోసం ముదిగుబ్బ మండలం లోని అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు,హెల్పర్ల చేపట్టిన ర్యాలీలో పాల్గొని మరియు తహసిల్దార్ ఆఫీస్ లో నిరసన దీక్షశిబిరం సందర్శించి వారికి సంఘీభావం తెలిపి వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందని తెలియచేసే యడం జరిగింది. ఇందులో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, సాకే రంగనాయకులు,కొలసాని చంద్ర,అయూబ్ ఖాన్, భానుచంద్ర, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసం కావాల... సూపరిపాలన కావాలో.. ప్రజలే నిర్ణయించుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి వైఎస్ఆర్సిపి పరిపాలనలో అన్యాయాలు, అక్రమాలు,దాడులు,దౌర్జన్యాలు జరుగుతున్నాయని, అడ్డు అదుపు లేకుండా నియోజకవర్గ ప్రజలను ప్రలోభాలకు గురిచేసి,పరిపాలన సాగించడం ప్రజలే చూస్తున్నారని,విధ్వంసం కావాలో.....సూపరిపాలన కావాలో...ప్రజలే నిర్ణయించుకోవాలని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో మండల పరిధిలోని కత్తే కొట్టాల, మోటుమర్ల,నిమ్మలకుంట గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళుతూ టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన పథకాలనుఆ గ్రామ ప్రజలకు వివరించారు.ఈ మ్యానిపోస్ట ద్వారా ఎంతమందికి లబ్ది కలుగు తుంది అనే విషయాలను కూడా వారు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య,మహేష్ చౌదరి, పోతుకుంట లక్ష్మన్న, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ ఎంపీపీ మద్దిలేటి, నిమ్మలకుంట కుళ్లాయప్ప, కాటమయ్య, తలారి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్య.. భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది వేస్తుందని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ఉపయోగాలతో ముద్రించిన ఎస్ఎస్సి 2024 మోడల్ టెస్ట్ పేపర్స్ పుస్తకాలను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బండి శేషన్నతో పాటు ఎంఈఓలు- రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రామకృష్ణనాయక్, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, సాయి గణేష్, యుటిఎఫ్ జిల్లా మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామాంజనేయులు, స్థానిక నాయకులు నాగేంద్ర కుమార్, రాంప్రసాద్, పాల్గొన్నారు.

హైకోర్టు బెయిల్ ఉత్తర్వులు మంజూరు

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పై ఇటీవల వైసిపి నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో హైకోర్టు బెయిల్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, వాటి ప్రతులను వన్ టౌన్ పోలీసులకు సమర్పించడం జరిగిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలపై నాటి అధికార పార్టీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసిన చట్ట ప్రకారం తాము ఎదుర్కొంటామని తెలిపారు. తెలుగుదేశం న్యాయవిభాగం రాష్ట్ర కోశాధికారి హైకోర్టు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది ఎంకే కాలువ అంజన్ రెడ్డి, ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెలుగుదేశం న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంపి సుబ్బారావు ఇచ్చిన బేయిల్ ప్రత్రులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, గొట్లూరు జీవి, దాము, తలారి ప్రతాప్, జయరాం, నత్తి శ్రీరామ్ రెడ్డి, చిలకం సుధాకర్ రెడ్డి, భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల దీక్షకు మద్దతు పలికిన చిలకం మధుసూదన్ రెడ్డిబీబీ పట్టణములోని కోర్టు ముందు ఆవరణములో రెండు రోజులుగా న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దీక్షలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన నాయకులతో వెళ్లి పూర్తి మద్దతును తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ న్యాయమైన సమస్యల కోసం మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు హామీ ఇచ్చారు. న్యాయపరంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కోటికి రామాంజి, చిలకం సుధాకర్ రెడ్డి, భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం

విశాలాంధ్ర-ధర్మవరం : మా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలను కొనసాగిస్తూనే ఉంటామని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన తపాలా కార్యాలయం ముందు మూడవరోజు ఉద్యోగులు తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుబ్బాచారి, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, షఫీ, నాగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మనోహర్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి గోను గుంట్ల సూర్యనారాయణ హయాంలోనే...

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజక వర్గం యొక్క అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ హయాములోనే జరిగింది అని గోనుగుంట్ల అనుచరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, బోడగల గిరిధర్ మాట్లాడుతూ గోనుగుంట్ల సూర్యనారాయణ మారుమూల గ్రామానికి కూడా చారు రోడ్డు వేసిన ఘనత వారికే దక్కిందని తెలిపారు, ఇప్పటికే నియోజకవర్గ గ్రామ ప్రజలు గోనుగుంట్ల సూర్యనారాయణ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. అన్ని వర్గాలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను అందించడం జరిగిందని, ఎమ్మెల్యే కేతిరెడ్డి ఒకరిని విమర్శించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలన సరిగా లేదని, కేతిరెడ్డి పాలనలో నియంత్రించే విధంగా వారు వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో గెలిచిన ఎమ్మెల్యే కేతిరెడ్డి గత నాలుగున్నర ఏళ్ల పాలనలో అభివృద్ధి ఎక్కడ చేశారని వారు ప్రశ్నించారు. మీ పాలనను నియోజకవర్గ ప్రజలు అంతా గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలే నీకు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నబి రసూల్, దుస్సా కృష్ణ, సరితాళ దస్తగిరి, నారాయణస్వామి యాదవ్, రాప్తాటి రాము, ఏలుకుంట్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 15,డిసెంబర్ 2023

కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

20 న విజయవాడ లో ధర్నా కు తరలి రండి
వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ఉపాధి హామీ పనులు కల్పించడం,కరువు నివారణ చర్యలు చేపట్టడం, గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాలకు వలసలు నివారించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆసంఘం నాయకులు నాగరాజు,శ్రీనివాసులుతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 41 ప్రకారం పౌరులకు పనిచేసే హక్కుకు అనుగుణంగా పని కల్పనను చట్టబద్ధం చేస్తూ 2005 లో కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించిందని గుర్తు చేశారు.గ్రామీణ కూలికి ఏడాదికి వంద రోజులు పని కల్పించాలని, వలసలు కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణం ప్రతి గ్రామంలో ప్రారంభించాలని ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 2,40,000 కోట్లు రూపాయలు నిధులు కేటాయించాలని ఉపాధి హామీ జాబు కార్డ్ లోని ప్రతి కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2024 జనవరి 1 నుండి కొన్ని మార్పులు చేస్తూ పనిచేసే చోట ముఖచిత్రం హాజరు పెట్టాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద కొండగుట్టల్లో,సుదూర ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు నెట్ వర్కు సరిగా లేక ముఖచిత్రం హాజరు సక్రమంగా ఉండదన్నారు.రెండు పూటల పని విధానంను తీసివేయాలని సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు.ఉపాధి హామీ కూలీలకు నష్టం జరుగుతున్న ఎన్ఐసి సాఫ్ట్ వేర్ ను తీసివేసి పాత సాఫ్ట్ వేర్ నే కొనసాగించాలన్నారు.పని అడిగిన వారం రోజుల్లో పని కల్పించాలని లేనిపక్షంలో చట్టంలో పొందుపరిచిన నిరుద్యోగ భృతి కచ్చితంగా ఇవ్వాలన్నారు.పని ప్రదేశాల్లో చట్టంలో పొందుపరిచిన ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వడదెబ్బ నుండి రక్షణ పొందడానికి గుడారాలు ఏర్పాటు చేయాలని పనిముట్లు,మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరు, ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.ఉపాధి పని చేస్తున్న కూలీ అకస్మాత్తుగా ఆ ప్రదేశంలో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగాలంటే మేటిల్ వ్యవస్థను కొనసాగించాలన్నారు.ఈ నెల 20 న విజయవాడ నగరంలోని ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నామని అనంతపురం జిల్లా నుండి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం : ఓబులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే. రాబోయే రోజుల్లో తగిన మూల్యం అందించక తప్పదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఓబులు అన్నారు. అంగన్వాడీల వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సమ్మెలో భాగంగా మూడవరోజు కణేకల్లు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ వర్కర్లు బొమ్మనహాల్లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. దీనికి సంఘీభావంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఓబులు, అంగన్వాడీ వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి రమాదేవిలు సంఘీభావం తెలి పారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అంగన్వాడీ వర్కర్లను ఇబ్బంది పెట్టేందుకు గురిచేస్తుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పోలీసులతో బెదిరింపులకు పాల్పడినా, తాళాలు దౌర్జన్యంగా లాక్కొన్నేందుకు ప్రయత్నించినా ఆందోళనకు గురికావల్సిన అవసరం లేదని ఓబులు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల ప్రాజెక్టు ఆధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డు అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్లకు కనీస వేతన ఉద్యోగ భద్రత మ్యాండేస్ విధానం రద్దు చేయాలని బొమ్మనహాళ్ మండలంలో ఉన్న ఫీల్డు అసిస్టెంట్లు ఎంపీడీఓ షకీలాబేగంకు వినతిపత్రం అందించారు. పీలు అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు వేతనం అమలు చేసి పనిదినాల టార్గెట్ విధానం రద్దు చేసి ఫీల్డు అసిస్టెంట్లం దరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మూడు సం వత్సరాలు పూర్తి అయిన ఫీల్డు అసిస్టెంట్లందరికీ ఎన్టీఈ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డు అసిస్టెంట్ల అధ్యక్షుడు హులిగప్ప, ఉపాధ్యక్షులు మల్లికార్జున, ప్రదీప్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - శెట్టూరు : మండలం కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద మూడవరోజు కొనసాగుతున్న అంగనవాడీల సమ్మె ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయింది అని అన్నారు. అంగనవాడీల సమ్మెను నిర్వీర్యం చేయడానికి అధికార యంత్రాంగం ఒత్తిడి చేస్తున్న ఎక్కడా కూడా తలొగ్గే పరిస్థితి లేదన్నారు. అంగనవాడీల న్యాయ బద్ధమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలనికోరుతున్నాం, రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులుగా అంగనవాడీల కార్యకర్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నం ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అని అన్నారు. ఇప్పటికైన స్పందించి సమస్యలను పరిష్కరించెడ విధంగా చూడాలాని లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, మండల కార్యదర్శి అపర్ణ,అధ్యక్షురాలు ద్రాక్షయణి, సెక్టార్ లీడర్స్ విశాలక్షి,కామాక్షి,సరస్వతి ,పార్వతి గంగాభవాని, గౌరీ, వన్నూరక్క అంజనమ్మ, పాల్గొన్నారు.

ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉరవకొండ పట్టణానికి చెందిన కోలే గుండ్ల శేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శేఖర్ గురువారం ఉరవకొండలో విలేకరు లతో మాట్లాడుతూ నన్ను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడానికి సహాయ సహకారాలు అందించిన ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ చైర్మన్ పాలపర్తి శ్రీనివాస్ చక్రవర్తి, పివి గాయత్రీ దేవి, ప్రభాకర్ కు రాష్ట్ర కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఎరుకుల జాతి ఐక్యతకు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎరుకుల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పై కూడా పోరాటాలు నిర్వహించి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎరుకుల కులస్తులు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా ఎప్పుడైతే అభివృద్ధి చెందుతాము అప్పుడే మన జాతికి న్యాయం చేసిన వాళ్లమవుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శేఖర్ ను పలువురు అభినందించారు.

వైస్సార్ బీమా సాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో 10 వ వార్డు బళ్లారి రోడ్డు నందు నివాసం ఉంటున్న అన్నపూర్ణ అనారోగ్యంతో మృతి చెందినది.దీంతో గురువారం వైస్సార్ బీమా తక్షణ సాయం కింద 10 వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగతా 90 వేల రూపాయలు వారి ఖాతా లో జమ అవుతాయని సర్పంచ్ లలిత, వార్డు సభ్యుడు నిరంజన్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ విభాగం వైస్సార్సీపీ అధ్యక్షడు బసవరాజు,మాజీ ఎంపీపి చందా చంద్రమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వన్నూర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై కి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఎస్సై వెంకటస్వామిని గురువారం ఉరవకొండ ఎంపీపీ నరసింహులు,విడపనకల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు తిప్పయ్య ఘనంగా సన్మానించారు. వారికి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్ కు నిర్వచనం తెలిపారని పేర్కొన్నారు. వీరితో పాటు అనేక రాజకీయ పార్టీలు కుల సంఘాలు కూడా ఎస్సైను ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు.

అంగన్వాడి వర్కర్లను బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు

....సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు....

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలో 3వ రోజు తమ సమస్యలను పరిష్కరించాలని ఒకవైపు అంగన్వాడి వర్కర్లు సమ్మె చేస్తుంటే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విరివింప చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకుండా అధికారులతో, పోలీసులతో అంగన్వాడి వర్కర్లపై బెదిరింపులకు పాల్పడుతూ సమ్మె విచ్చినానికి ప్రయత్నించడం సిగ్గుచేటని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు విమర్శించారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజులో భాగంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు హాజరై సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయమని అంగన్వాడీ వర్కర్లు అడుగుతుంటే ఆ దిశగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నేడు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తెరిపించేందుకు అధికారులతో అంగన్వాడి వర్కర్లకు ఫోన్లు చేయించి సెంటర్ల తాళాలు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడటం ఎంత మేరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నటువంటి వేతనాల కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇవ్వకుండా ఈ రకంగా అంగన్వాడి వర్కర్లను ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మరోవైపుఏమీ తెలియని లబ్ధిదారుల కుటుంబ సభ్యులను అంగన్వాడి సెంటర్ల వద్దకు పిలిపించుకుని సెంటర్ల తాళాలను పగలగొట్టించడం హేయమైన చర్యని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఐసిడిఎస్ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న పోషక ఆహారం అందాలనే చిత్తశుద్ధి ఉంటే సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి శాంతియుతంగా పరిష్కారం చూపాలని , అలా కాకుండా బెదిరింపుల ద్వారానే అంగన్వాడి సెంటర్లను తెరిపించి సచివాలయ ఉద్యోగులతో పనులు చేయిస్తే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తద్వారా ఏర్పడే ఆటంకాలు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్. లోకేష్, ఎం.మల్లికార్జున, మండల సభ్యులు, మండల అంగన్వాడి సెక్టార్ అధ్యక్షులు పి.గోవిందమ్మ, కార్యదర్శి అనురాధ , అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృ మరణము,ఆరు 6 శిశు మరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా గత మాసంలో జరిగిన శిశు మాతృ మరణాలను గురించి వైద్యాధికారులతో వివరంగా సమీక్ష నిర్వహించారు.అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమర ణాలు శిశుమరణాలు నివారించాలనిఅన్నారు. శిశు మరణం కానీ జరిగిన పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ... రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,కాన్పుకు కాన్పుకు ఎక్కవ సమయం వున్నా,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి 100 మంది గర్భిణీ స్త్రీలలో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భవతులు ఉంటారని అట్టివారిని మనం గుర్తించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ వారి సంబంధీకులతో మాట్లాడి బర్త్ ప్లాన్ చేయాలనీ ,ఊహించిన ప్రసవ తేదికి మూడు రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించాలని అలాగే ఆసుపత్రి నందే డెలివరీ జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల కో - ఆర్డినేటర్ డా .పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డా శంకర్ నారాయణ ,మత్తుమందు వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్, స్త్రీ వైద్య నిపుణులు డా పార్వతి ,ఎం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న , ఎం పి హెచ్ యస్ హేమలత , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' యువతకు ఆటలు మంచి అవకాశం

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

విశాలాంధ్ర-శింగనమల : ఆడుదాం ఆంధ్ర' లాంటి కార్యక్రమాన్ని దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేపట్టలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహించేందుకు అద్భుతమైన కార్యక్రమం తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.అనంతపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ' ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీల ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. మంచి క్రీడాకారులకు మంచి ప్లాట్‌ఫామ్‌ను సీఎం జగనన్న ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభ బయటకు వస్తుందని దీంతో క్రీడాకారులను గుర్తించడమే కాకుండా వారికి కావాల్సిన ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సరైన అవకాశాలు లేక క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ మరుగున పడిపోతోందని ఆడుదాం ఆంధ్ర వల్ల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయవచ్చన్నారు.క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తున్నట్లు డి.ఎస్.డి.ఓ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి, కబడి కోచ్ అనిల్, షటిల్ కోచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు పురస్కారాలు

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 49 మందికి ప్రశంసా పత్రాలు అందజేత

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రజల మాన,ధన, ప్రాణాలను రక్షించడంలో గత నెల ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని మరియు గ్రామ మహిళా పోలీసులను ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందిస్తూ గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలు పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేసి దొంగలను అరెస్టు చేయడంతో పాటు జవాబుదారీగా సదరు సొమ్మును బాధిత ప్రజలకు అందజేయడం...సిసిటిఎన్ఎస్ లో ప్రాపర్ గా వివరాలు అప్ డేట్ చేయడం...వివిధ సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం చేసిన వారిని కాపాడటం...చోరీకు గురైన డ్రిప్ వైర్లు రికవరీ చేసి బాధిత రైతులకు ముట్టజెప్పడం...ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తులో సహకరించడం... సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ఆధారాలు లేని గుర్తు తెలియని మృతదేహాల కేసులు ఛేదించడం...లోక్ అదాలత్ లో చాలా కేసులకు పరిష్కారం చూపడంలో కృషి చేయడం...ప్రాపర్‌గా వివిధ అంశాలపై సమాచారం సేకరించడం...సమస్యాత్మక మరియు ఫ్యాక్షన్ గ్రామాలలో తరుచూ పర్యటించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం...స్పందన పిటీషన్ల పరిష్కారంలో పిటీషనర్లకు సంబంధిత పోలీసులకు వారధిగా వ్యవహరించి అప్పగించిన విధులను సక్రమంగా చేయడం... విధులలో ఉత్తమ సేవలు అందించిన 49 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

అన్నదాన ప్రభువు అయ్యప్ప

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలో వెలసిన ధర్మ శాస్త్ర హరి హర సుతుడు అయ్యప్ప స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిత్యం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణానికి చెందిన భూలోకం శ్రీరాములు యాదవ్ దాదాపు 800 మంది అయ్యప్పలకు అన్నదానం చేశారు. ప్రతి యేటా అయ్యప్ప మాలధారణలో మండల (41)రోజుల పాటు కఠోర నియమ నిష్టలతో దీక్షలు చేస్తున్న అయ్యప్పలకు అన్నదానం (బిక్ష)చెయ్యడం పూర్వ జన్మ సుకృతం అన్నారు.అయ్యప్ప ఆలయంలో 60రోజుల పాటు అయ్యప్ప సేవా సమితి, దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సేవా సమితి సభ్యులు శ్రీరాములు యాదవ్ కు దుశాలవ వేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మీసాల శ్రీనివాసులు, నరసింహులు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి వైసీపీతోనే

వైసీపీ మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం సంకేపల్లి పంచాయతీ సచివాలయం నందు జరిగిన వైఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ సివినారాయణరెడ్డి హాజరయ్యారు వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలు ప్రతి ఒక్కటి నేరుగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల వద్దకే నేరుగా అందిస్తున్నారు, కావున ఈ రాష్ట్రానికి మళ్లీ మన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అదేవిధంగా మన ధర్మవరానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే కావాలని మండల కన్వీనర్ సివినారాయణరెడ్డి ప్రజలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న గోపాల్,సచివాలయం కన్వీనర్ భాస్కర్,రాజు, హరీష్, నారాయణరెడ్డి, నారాయణస్వామి, కృష్ణమనాయుడు, ఎం రాజు,రామచంద్ర మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన హోంగార్డుని సన్మానించిన ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: పదవీ విరమణ పొందిన హోంగార్డ్ నాగరాజు ను జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి. సన్మానించారు. గురువారం ఎస్పీ ఛాంబర్ నందు శాలువా కప్పి సన్మానించారు. హిందూపురం లో పనిచేస్తు హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. నాగరాజు విధులలో మంచి పేరు తెచ్చుకొని విధులు అంకిత భావంతో, నిర్వహించారని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరికి ఉద్యోగంలో పదవి విరమణ సర్వసాధారణమేనన్నారు.ఈ సందర్భంగా, ఒక్కరోజు హోంగార్డుల వేతనం 4,35,000 చెక్కును ఆయనకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి విజయ్ కుమార్, ఎస్బి సిఐ రవీంద్రారెడ్డి, ఆర్ ఐ రాజశేఖర్ రెడ్డి, , హోంగార్డ్ ఏఎస్ఐ శ్రీరాములు ,హోంగార్డులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-పుట్లూరు: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పుట్లూరు భవిత కేంద్రం నందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విధ్యాధికారులు 1.శ్రీదేవి,2.ప్రేమ కుమార్ హాజరై ముగ్గురు పిల్లల చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి సంబంధించిన దివ్యాంగులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, భవిత స్కూల్ అసిస్టెంట్ పుష్పావతి, ఐఈఆర్పి సుదర్శన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.